

దుగ్గిరాలలో బస్సును ప్రారంభిస్తున్న ఎంపీపీ సంతోష రూపవాణి, జెడ్పీటీసీ సభ్యురాలు అరుణ



నులకపేట నుంచి సభకు బయలు దేరిన బస్సులను ప్రారంభిస్తున్న నాయకులు



పెనుమాక నుంచి సభకు బయలు దేరిన బస్సుల వద్ద నాయకులు, కార్యకర్తలు

మంగళగిరి నుంచి మేదరమెట్లకు తరలిన జన సంద్రం

- 'సిద్ధం' సభకు నియోజకవర్గం నుంచి పెద్ద ఎత్తున వెళ్లిన నాయకులు, కార్యకర్తలు
- 'వన్స్‌మోర్ సీఎం జగన్' నినాదాలతో హోరెత్తిన పట్టణాలు, పల్లెలు
- సభా ప్రాంగణానికి వెళ్లే వాహనాలను జెండా ఊపి ప్రారంభించిన స్థానిక నాయకులు
- మంగళగిరిలో బస్సును ప్రారంభించిన ఇన్‌చార్జి మురుగుడు లావణ్య

తాడేపల్లిరూరల్: బాపట్ల జిల్లా మేదరమెట్ల సమీపంలోని పి.గుడిపాడులో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న 'సిద్ధం' సభకు మంగళగిరి నియోజకవర్గం నుంచి ఆదివారం వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు భారీగా బస్సులు, కార్లు, ఇతర వాహనాల్లో మేదరమెట్లకు తరలివెళ్లారు. సీఎం జగన్ నాయకత్వం వర్ధిల్లాలి..అంటూ కార్యకర్తలు, అభిమానులు నినాదాలతో హోరెత్తించారు. వైఎస్సార్ సీపీని గెలిపించడానికి మేము 'సిద్ధం' అంటూ వాహనాల్లో సందడి చేశారు. మంగళగిరి పట్టణ పరిధిలోని పలు ప్రాంతాల నుంచి పార్టీ కార్యాలయానికి వచ్చిన కార్యకర్తలు సభకు బయలు దేరుతుండగా మంగళగిరి నియోజకవర్గ వైఎస్సార్ సీపీ ఇన్‌చార్జి మురుగుడు లావణ్య, మాజీ ఎమ్మెల్యే కాండ్రు కమల వైఎస్సార్ సీపీ జెండా ఊపి బస్సులు ప్రారంభించారు. ఈ సందర్భంగా లావణ్య మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి రాబోయే ఎన్నికల శంఖారావం పూరిస్తూ బాపట్ల జిల్లా మేదరమెట్లలో 'సిద్ధం' సభను ఏర్పాటు చేశారని అన్నారు. పెత్తందార్లకు, పేదలకు మధ్య జరిగే ఈ పోరులో విజయం సాధించేందుకు మనందరం ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి అండగా ఉండాలని పిలుపునిచ్చారు. పేద ప్రజలంతా ఓటు వేసేటప్పుడు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సంక్షేమ పథకాల ద్వారా అందించిన లబ్ధిని గుర్తుంచుకోవాలని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ పట్టణ అధ్యక్షులు ఆకురాతి రాజేష్, సంకే సునీత, మల్లవరపు సుధారాణి, కొల్లి గిరి, బెజ్జం రాజాజీ, కుంచాల కిషోర్, ఆంజనేయులు, ప్రశాంత్, పెద్దబ్బాయి, ఎంఏఎస్‌సీ వ్యవస్థాపకులు బేతపూడి సాంబయ్య, మంగళగిరి నియోజకవర్గ కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.



తాడేపల్లి బైపాస్ నుంచి బయలు దేరిన కార్యకర్తలు, అభిమానులు

మంగళగిరి రూరల్‌లో..

మంగళగిరి రూరల్ నుంచి ప్రతి గ్రామంలో 'సిద్ధం' సభకు వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు బయలు దేరారు. కాజా గ్రామంలో సభకు వెళ్లే ముందు గ్రామంలో యువకులు బైక్ ర్యాలీ నిర్వహించి 'వన్స్‌మోర్ సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి' అంటూ నినాదాలు చేశారు. నిడమర్రు, నూతక్కి, రామచంద్రాపురం, కురగల్లు, బేతపూడి, నవులూరు, యర్రబాలెం ప్రాంతాల నుంచి కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున 'సిద్ధం' సభకు వెళ్లారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొని బస్సులకు జెండాలు ఊపారు.

తాడేపల్లిలో..

తాడేపల్లి పట్టణ పరిధిలోని కొత్తూరు, క్రిస్టియన్ పేట, సీఎస్ఆర్ కళ్యాణ మండపం రోడ్, మహానాడు, సుందరయ్యనగర్, సీతానగరం, ముగ్గురోడ్డు, పోలకంపాడు, డోలాస్‌నగర్, ప్రకాష్‌నగర్, బ్రహ్మానందపురం, బొగ్గిళ్ల ప్రాంతాల నుంచి 'సిద్ధం' సభకు భారీగా వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలు బయలు దేరారు. తాడేపల్లి పట్టణ పరిధిలోని నవోదయా కాలనీలో వైఎస్సార్ సీపీ పట్టణ అధ్యక్షుడు బుర్రముక్కు వేణుగోపాల స్వామిరెడ్డి బస్సును ప్రారంభించారు. కొత్తూరులో తాడేపల్లి మున్సిపల్ వైస్ చైర్మన్ దొంతిరెడ్డి రామకృష్ణారెడ్డి, నులకపేట, ప్రకాష్‌నగర్, బ్రహ్మానందపురం, బొగ్గిళ్ల ప్రాంతాల్లో జేసీఎస్ గుంటూరు జిల్లా కో ఆర్డినేటర్ ఈదులమూడి డేవిడ్ రాజు, మాజీ కౌన్సిలర్లు ఎండీ గోరే, మాచర్ల అబ్బు, దర్శి విజయశ్రీ బస్సును ప్రారంభించారు. తాడేపల్లి సీఎస్ఆర్ రోడ్డులో శ్రీ ఇంద్రకీలాద్రి టస్ట్ బోర్డు మెంబర్ జక్కిరెడ్డి కృష్ణారెడ్డి బస్సును ప్రారంభించారు. నులకపేట బాబూ జగ్జీవన్‌రామ్ కాలనీలో జిల్లా ఎస్టీ సెల్ అధ్యక్షుడు మేడా పండు, సీతానగరంలో తాడేపల్లి పట్టణ ఎస్టీ, బీసీ సెల్ అధ్యక్షులు బాలసాని అనిల్, బత్తుల దాసు, మహానాడు పట్టణ మహిళా అధ్యక్షురాలు పార్వతి తదితరులు బస్సులను ప్రారంభించారు.

తాడేపల్లి రూరల్‌లో..

తాడేపల్లి రూరల్ ప్రాంతాలైన పెనుమాక, ఉండవల్లి, కుంచనపల్లి, ప్రాతూరు, గుండిమెడ, చిర్రావూరు, మెల్లెంపూడి, వడ్డేశ్వరం, కొలనుకొండ, ఇప్పటం, తదితర ప్రాంతాల్లో 'సిద్ధం' సభకు భారీగా వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు బయలు దేరారు. కుంచనపల్లి ప్రాతూరు క్రాస్‌రోడ్ వద్ద వైఎస్సార్ సీపీ రూరల్ అధ్యక్షుడు అమరా నాగయ్య, కాపు సంఘం నేతలు మిరియాల రాంబాబు బస్సులను ప్రారంభించగా, వడ్డేశ్వరంలో వైఎస్సార్ సీపీ బీసీ సెల్ నియోజకవర్గ నాయకులు కత్తిక రాఘవరావు, కత్తిక మల్లికార్జునరావు (బుల్లబ్బాయి), గొడవర్తి శ్రీను, మైనార్టీ సెల్ నాయకులు బస్సును ప్రారంభించారు. ఇప్పటంలో పార్టీ అధ్యక్షులు లచ్చి వెంకటేశ్వర్లు, తులసీదాసు, హరిబాబు గౌడ్, బ్రహ్మరెడ్డి బస్సులను ప్రారంభించారు. పెనుమాకలో దామేష్‌రెడ్డి, బొక్కా నాని, భుజంగరావు, ప్రభాకర్ రెడ్డి తదితరులు బస్సులను ప్రారంభించారు. ఉండవల్లిలో దంటు గోవర్ధన్‌రెడ్డి, బాలాజీరెడ్డి, రాజశేఖర్‌రెడ్డి, జేసీఎస్ మండల కన్వీనర్ అనిల్, భాగ్యరాజు, శ్రావణ్, సంకురు వేణు బస్సులను ప్రారంభించారు. చిర్రావూరు, గుండిమెడ, ప్రాతూరు, మెల్లెంపూడి, కొలనుకొండల్లో వైఎస్సార్ సీపీ నాయకులు మేకల సాంబశివరావు, బాజీ గంగాధర్, సంకురు మరియబాబు, రాజారెడ్డి, నూతక్కి శ్రీనివాసరావు, గొట్టిపాటి వెంకటేశ్వరరావు తదితరులు వాహనాలను ప్రారంభించారు.

దుగ్గిరాల మండల పరిధిలో..

దుగ్గిరాల మండల పరిధిలోని 18 గ్రామాల నుంచి వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ శృంగారపాటి రత్నం, బీసీ సెల్ జిల్లా అధ్యక్షులు దానబోయిన వెంకటేశ్వరరావు (డీవీఆర్), ఎంపీపీ దానబోయిన సంతోష రూపవాణి, జెడ్పీటీసీ సభ్యురాలు మేకతోటి అరుణ, వీరయ్య, మార్కెట్ యార్డ్ చైర్మన్ షేక్ బాజీ, వివిధ గ్రామాల్లో సర్పంచులు, వైఎస్సార్ సీపీ నాయకుల ఆధ్వర్యంలో 50 బస్సులు, 50 కార్లలో కార్యకర్తలు, అభిమానులు సభకు తరలి వెళ్లారు. ఈ సందర్భంగా ఎంపీపీ దానబోయిన సంతోష రూపవాణి, జెడ్పీటీసీ సభ్యురాలు మేకతోటి అరుణ మాట్లాడుతూ సభకు అనూహ్య స్పందన లభించిందని అన్నారు. మండలంలోని 18 గ్రామాల నుంచి పార్టీ అధ్యక్షులు, ఇతర నాయకుల ఆధ్వర్యంలో భారీగా బయలు దేరి సభను జయప్రదం చేస్తున్నారని వెల్లడించారు. రాబోయే ఎన్నికల్లో వైఎస్సార్ సీపీ జెండాను మంగళగిరి నియోజకవర్గంలో ఎగురవేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్‌లు బాణావత్ ఖుషీబాయి, ఉన్నం ఝాన్సీరాణి, యార్లగడ్డ శ్రీచంద్ర దుర్గావాని, ఇత్తడి రమేష్‌బాబు, దాసరి సుందరమ్మ, కొండూరు సుధారాణి, పలుకూరు మేరమ్మ, షేక్ అజీజున్, బి. శ్రీనివాసరెడ్డి, గంపల గంగాధర రావు, ఎంపీటీసీ సభ్యులు, తదితరులు ఉన్నారు.

'సిద్ధం' సభకు తరలిన అభిమానులు

ఫిరంగిపురం: బాపట్ల జిల్లా మేదరమెట్లలో ఆదివారం నిర్వహించే 'సిద్ధం' సభకు మండలంలోని పలు గ్రామాల నుంచి అభిమానులు, నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలివెళ్లారు. పలు ప్రాంతాల్లోని వాహనాలకు జెడ్పీటీసీ సభ్యురాలు దాసరి కత్తిరేణమ్మ, వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు మార్పులు శివరామిరెడ్డిలు జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేదల పక్షపాతి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అని ఈ కారణంగానే గ్రామాల నుంచి పెద్ద ఎత్తున అభిమానులు సభకు తరలి వెళుతున్నారని చెప్పారు. 40 బస్సులు, 30 కార్లు, ఆటోలు, పలు ద్విచక్ర వాహనాలలో స్వచ్ఛందంగా అభిమానులు తరలి వెళ్లినట్లు తెలిపారు. కార్యక్రమంలో మండల నాయకులు కె. చిన్నపురెడ్డి, ఎం.బాబు, బి.అంజిరెడ్డి, శ్రీనివాసరెడ్డి, చేవూరి రామమోహన్‌రెడ్డి, పి.రఘు, డి.నరేంద్ర, బ్రహ్మరెడ్డి, చౌడయ్య, డి. కోటేశ్వరరావు, ఎస్.నాగరాజు, మస్తాన్‌వలి, ఈశ్వర రెడ్డి, పి.శ్రీనివాసరెడ్డి, డి.సురేష్, డి.మెల్కియా, డి.చంద్రం, ఖాజావలి పాల్గొన్నారు.



తుళ్లూరు మండలం లింగాయపాలెం నుంచి బస్సుల్లో బయలు దేరుతున్న వైఎస్సార్ సీపీ శ్రేణులు



తుళ్ళూరు మండలం హరిశ్చంద్రపురంలో జెండా ఊపి బస్సులను ప్రారంభిస్తున్న వైఎస్సార్ సీపీ నాయకులు

'జై జగన్' నినాదాలతో హోరెత్తిన రహదారులు

తాడికొండ, తుళ్లూరు మండలాల నుంచి వేలాదిగా తరలిన కార్యకర్తలు, నాయకులు

తాడికొండ: బాపట్ల జిల్లా మేదరమెట్ల సమీపంలోని పి.గుడిపాడులో నిర్వహిస్తున్న 'సిద్ధం' సభకు తాడికొండ, తుళ్లూరు మండలాల నుంచి వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు భారీగా తరలి వెళ్లారు. గ్రామాల నుంచి పెద్ద ఎత్తున ప్రజలు స్వచ్ఛందంగా బస్సులలో ఎక్కి రెట్టించిన ఉత్సాహంతో బయలుదేరారు. అన్ని గ్రామాలలో ముఖ్య నాయకులు, ప్రజా ప్రతినిధులు జెండా ఊపి సభకు తరలి వెళ్లే వాహనాలను ప్రారంభించారు. వాహనాల్లో జై జగన్ నినాదాలు హోరెత్తాయి. తాడికొండ నియోజకవర్గంలో మొత్తం 150కి పైగా బస్సులు, 40 ప్రైవేటు వాహనాలు, 50కి పైగా కార్లు, పలువురు యువత ద్విచక్ర వాహనాలపై వేలాదిగా తరలి వెళ్లడంతో రహదారులన్నీ సందడిగా మారాయి. ఎన్నికల యుద్ధ వాతావరణాన్ని తలపించేలా వైఎస్సార్ సీపీ శ్రేణులు చేసిన నినాదాలు విజయ సంకేతాన్ని చూపాయి.



జెండా ఊపి ప్రారంభిస్తున్న జెడ్పీటీసీ సభ్యురాలు కత్తిరేణమ్మ



ఉండవల్లి దళితవాడ నుంచి 'సిద్ధం' సభకు బయలు దేరిన బస్సు



'సిద్ధం' సభ వద్ద స్థానిక నాయకులతో తాడేపల్లి రూరల్ మండల అధ్యక్షుడు అమరా నాగయ్య



తాడికొండలో జెండా ఊపి బస్సును ప్రారంభిస్తున్న వైఎస్సార్ సీపీ నాయకులు

క్లుప్తంగా

వృద్ధాశ్రమంలో నేత్ర వైద్య శిబిరం



తాడేపల్లిరూరల్ : మంగళగిరి పట్టణ పరిధిలోని రామనాథం చినకోటయ్య, శివపార్వతమ్మ వృద్ధాశ్రమంలో ఆదివారం 106వ నేత్ర శిబిరాన్ని నిర్వహించారు. వైఎస్సార్ సీపీ మంగళగిరి ఇన్‌చార్జి లావణ్య, మాజీ ఎమ్మెల్యే కాండ్రు కమల హాజరై వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. అనంతరం అవసరమైన వారికి ఉచితంగా కళ్ళ జోళ్లను అందజేశారు. లావణ్య మాట్లాడుతూ వైఎస్సార్ సీపీ ప్రభుత్వం వైద్య రంగంలో పెనుమార్పులు తీసుకువచ్చి పేదలకు ఉచితంగా వైద్యం అందిస్తోందని అన్నారు. ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లి కంటి వైద్యం చేయించుకోలేని వారి కోసం రామనాథం చినకోటయ్య, శివ పార్వతమ్మ వృద్ధాశ్రమంలో ప్రతి నెలా ఉచిత నేత్ర వైద్య శిబిరాన్ని నిర్వహించి ఉచితంగా కళ్లజోళ్లు అందజేయడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో మంగళగిరి పిరమిడ్ మాస్టర్ కోసనం కోటనాగ శ్యామల రావు, గుంటూరు జిల్లా చేనేత విభాగం అధ్యక్షుడు గుంటి రాజ్యలక్ష్మి, అమరావతి దేవాంగ సంఘం కార్యదర్శి అల్లక తాతారావు, రామనాథం శివకుమార్, పిరమిడ్ మాస్టర్ దీపాల సాంబశివరావు తదితరులు పాల్గొన్నారు.

కాపు జాగృతి కమిటీ ప్రమాణ స్వీకారం



తాడేపల్లిరూరల్ : మంగళగిరి తాడేపల్లి నగరపాలక సంస్థ పరిధిలో నూతనంగా ఏర్పడిన కాపు జాగృతి కమిటీ సభ్యులు ఆదివారం ప్రమాణ స్వీకారం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న కాపు జాగృతి రాష్ట్ర అధ్యక్షుడు చందు జనార్దన్ సభ్యులతో ప్రమాణ స్వీకారం చేయించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ జనాభా దామాషా ప్రకారం 25 శాతానికి పైగా ఉన్న కాపులకు చట్ట సభల్లో అవకాశం కల్పించాలని కోరుతున్నామన్నారు. రాజకీయాలకు అతీతంగా కాపులు అంతా సమైక్యంగా కలసికట్టుగా ముందుకు వెళ్లాలని కోరారు. పెనుమాక కాపు జాగృతి అధ్యక్షులుగా కోటిపల్లి తిరుమలరావు, సెక్రటరీగా పోలిశెట్టి నరసింహారావు, కోశాధికారిగా ముప్పెర ప్రవీణ్ కుమార్, సహాయ కార్యదర్శిగా చెక్కా నాని, ఎగ్జిక్యూటివ్ మెంబర్లుగా పోలిశెట్టి వాసు, ముప్పెర శేషు, చెక్కా సతీష్, ఈమని సురేష్, తోటకూర ప్రభాకర్, ముప్పెర కృష్ణలను ఎన్నుకున్నారు. కార్యక్రమంలో కాపు జేఏసీ నాయకులు జొన్న రాజేష్, రాష్ట్ర జేఏసీ నాయకులు అల్లుడు సాంబశివరావు, కొండిశెట్టి రాజేంద్ర, రాష్ట్ర చిరంజీవి యువత కోశాధికారి అమిరిశెట్టి వెంకటేశ్వరరావు, ఉండవల్లి గ్రామ కమిటీ అధ్యక్షులు కొప్పోలు ప్రదీప్‌కుమార్, ప్రధాన కార్యదర్శి దాసరి దుర్గా మల్లేశ్వరరావు, గాజుల సురేష్ పాల్గొన్నారు.

చేనేత కుటుంబాలకు జీవన దాత వైఎస్సార్

ఎమ్మెల్సీ హనుమంతరావు, ఎమ్మెల్యే ఆర్కే



తాడేపల్లిరూరల్ : దివంగత నేత డాక్టర్ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి నేతన్నల కోసం ఎన్నో సంక్షేమ పథకాలను అమలు చేశారని ప్రస్తుతం ఆయన తనయుడు సీఎం జగన్‌మోహన్‌రెడ్డి తన తండ్రి ప్రవేశపెట్టిన పథకాలను శక్తివంచన లేకుండా అమలు చేస్తున్నారని ఎమ్మెల్సీ మురుగుడు హనుమంతరావు, ఎమ్మెల్యే ఆళ్ళ రామకృష్ణారెడ్డి అన్నారు. ఆదివారం చేనేత వస్త్ర ఉత్పత్తిదారుల సంఘాలతో ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దివంగత నేత డాక్టర్ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో మంగళగిరి పట్టణ పరిధిలోని చేనేత వస్త్రాలను తయారు చేసే వారితో పాటు వర్తకులు పడుతున్న ఇబ్బందులను ఆయన దృష్టికి తీసుకువెళ్లామని అన్నారు. దీంతో ఆయన చేనేత వస్త్రాలను తయారు చేసే ముడి సరుకులపై రాయితీ ఇప్పించారని, చేనేత వస్త్రాల వ్యాపారం చేసుకునేందుకు పలు ప్రాంతాల్లో మార్కెట్ సౌకర్యం కల్పించారని గుర్తు చేశారు. మంగళగిరి చేనేత కీర్తిని నలు దిశలా వ్యాపించేలా నేతన్నల కోసం మంగళగిరి నిడమర్రు రోడ్‌లో షాపింగ్ కాంప్లెక్స్ నిర్మించామని తెలిపారు. మంగళగిరి సీటును చేనేత వర్గానికి కేటాయించాలని ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి నిర్ణయించారని వెల్లడించారు. దీనికి అంతా తమ మద్దతు తెలపాలని కోరారు. మంగళగిరి నుంచి పోటీ చేస్తున్న చేనేత సామాజిక వర్గానికి చెందిన మహిళ మురుగుడు లావణ్యను అంతా ఆశీర్వదించాలని కోరారు.

ప్రశాంత పోలింగ్ నిర్వహణకు సహకరించండి

సీఐ సీహెచ్ ప్రభాకర్

పొన్నెకల్లు(తాడికొండ): ప్రశాంత పోలింగ్ నిర్వహణకు ప్రజలు, రాజకీయ పార్టీలు సహకారం అందించాలని తాడికొండ సీఐ సీహెచ్ ప్రభాకర్ కోరారు. ఎన్నికల నేపథ్యంలో తాడికొండ మండలం పొన్నెకల్లు గ్రామంలోని వీధుల్లో కేంద్ర బలగాలతో కవాతు నిర్వహించిన అనంతరం ఆయన మాట్లాడారు. ఓటు హక్కు ప్రతి పౌరుడు వినియోగించుకునేలా చేయడం ద్వారా బలమైన ప్రజాస్వామ్య వ్యవస్థ నిర్మాణం సాధ్యమన్నారు. అందుకోసం ప్రతి ఒక్కరూ ఓటు హక్కును స్వేచ్ఛాయుత వాతావరణంలో వినియోగించుకునేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. ఎన్నికల నేపథ్యంలో రౌడీ షీటర్లు, వివాదాస్పద వ్యక్తుల కదలికలపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఎక్కడైనా వివాదాస్పద సంఘటనలు జరిగినా, జరిగే అవకాశాలు ఉన్నా ప్రజలు నేరుగా తన దృష్టికి తీసుకురావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పలు కేంద్ర బలగాలు, స్థానిక సిబ్బంది పాల్గొన్నారు.



పొన్నెకల్లులో కేంద్ర బలగాలతో కవాతు నిర్వహిస్తున్న సీఐ ప్రభాకర్

శివ నామస్మరణతో మార్మోగిన మంగళాద్రి

మంగళగిరి పురవీధుల్లో కనుల పండువగా రథోత్సవం

తాడేపల్లిరూరల్ : మంగళగిరి పట్టణ పరిధిలోని గంగా భ్రమరాంబ సమేత మల్లేశ్వరస్వామి ఆలయంలో మహాశివరాత్రి ఉత్సవాలు అంగరంగ వైభవంగా జరిగాయి. మల్లేశ్వరస్వామి వారి దివ్య రథోత్సవం ఆదివారం కనుల పండుగగా జరిగింది. ప్రత్యేకంగా అలంకరించిన రథంలో ఉత్సవ విగ్రహాలను ఏర్పాటు చేసి రథోత్సవం నిర్వహించారు. మాజీ మంత్రి, ఎథిక్స్ కమిటీ చైర్మన్ ఎమ్మెల్సీ మురుగుడు హనుమంతరావు కమిటీ సభ్యులతో కలసి ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. మంగళగిరి నగరం శివనామ స్మరణతో మార్మోగింది. ప్రధాన అర్చకులు ఆధ్వర్యంలో పూజా కార్యక్రమాల అనంతరం శివాలయం వద్ద నుంచి ప్రారంభమైన రథోత్సవం మెయిన్ బజార్ మీదుగా మిద్దె సెంటర్ వద్ద వున్న ఆంజనేయస్వామి గుడికి చేరుకుంది. మంగళగిరి పట్టణ పోలీసులు ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



రథంపై ఊరేగుతున్న ఉత్సవ మూర్తులు



రథోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్సీ మురుగుడు హనుమంతరావు

ఉచిత కంటి వైద్య శిబిరానికి స్పందన

తాడేపల్లిరూరల్ : మంగళగిరి తాడేపల్లి నగరపాలక సంస్థ పరిధిలోని నిడమర్రులో జిల్లా ప్రజా ఆరోగ్య పరిరక్షణ సమితి, భారత కమ్యూనిస్టు పార్టీ (సీపీఐ), జిల్లా అంధత్వ నివారణ సంస్థ, శంకర కంటి ఆసుపత్రి సంయుక్త ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరాన్ని ఆదివారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి ముప్పాళ్ల నాగేశ్వరరావు హాజరై వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ పేదలకు ఉచితంగా కంటి వైద్యం చేసేందుకు సహకరించిన ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు తెలియజేశారు. శిబిరంలో 50 మందికి ఉచితంగా కంటి పరీక్షలు చేశారు. అవసరమైన వారికి కళ్లజోళ్లు అందజేయనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. కార్యక్రమంలో సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి చిన్ని తిరుపతయ్య, జిల్లా కార్యదర్శి జంగాల అజయ్‌కుమార్, ఇండియన్ మెడికల్ అసోసియేషన్ పూర్వ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ రాం ప్రసాద్, విసనం హాస్పిటల్ వైద్యులు డాక్టర్ కిలారి సునీల్ కుమార్, ఆంధ్రప్రదేశ్ చేనేత కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పిల్లల మర్రి నాగేశ్వరరావు, జాలాది జాన్‌బాబు, బత్తూరి మోహనరావు, ఎస్‌కె కరీముల్లా, అల్లమూడి హనోక్ బాబు తదితరులు పాల్గొన్నారు.

పవర్ లిఫ్టింగ్ అకాడమీ ప్రారంభం

ఎమ్మెల్సీ హనుమంతరావు, ఎమ్మెల్యే ఆర్కే, పవర్ లిఫ్టింగ్ క్రీడాకారిణి సాదియా అల్మాస్ హాజరు

తాడేపల్లిరూరల్ : మంగళగిరి పట్టణ పరిధిలోని తెనాలి రహదారిలో గుమ్మడి పుల్లేశ్వరరావు పవర్ లిఫ్టింగ్ అకాడమీ ప్రారంభోత్సవాన్ని ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్సీ మురుగుడు హనుమంతరావు, ఎమ్మెల్యే ఆళ్ళ రామకృష్ణారెడ్డి (ఆర్కే) హాజరయ్యారు.ఎంటీఎంసీ అధికారులతో కలసి పవర్ లిఫ్టింగ్ అకాడమీని అంతర్జాతీయ పవర్ లిఫ్టింగ్ క్రీడాకారిణి సాదియా అల్మాస్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ మురుగుడు హనుమంతరావు, ఎమ్మెల్యే ఆర్కే మాట్లాడుతూ కార్పొరేషన్ సాధారణ నిధుల నుంచి రూ.52 లక్షల వ్యయంతో ఈ అకాడమీని నిర్మించామన్నారు. క్రీడా వేదికకు ఇంటర్నేషనల్ పవర్ లిఫ్టర్ సాదియా అల్మాస్ పేరును పెట్టామని అన్నారు. గుమ్మడి పుల్లేశ్వరరావు పేరు చెబితే మంగళగిరిలో తెలియనివారు లేరని అన్నారు. మంగళగిరికి చెందిన చంద్రిక, సాధియా అల్మాస్ వంటి మహిళలు జాతీయ, అంతర్జాతీయ పవర్ లిఫ్టింగ్ పోటీలలో గోల్డ్ మెడల్స్ సాధించడం గర్వించదగ్గ విషయమని అన్నారు. అనంతరం పవర్ లిఫ్టర్ సాదియా అల్మాస్‌ను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ పట్టణ అధ్యక్షులు ఆకురాతి రాజేష్, పలువురు ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు.



పవర్ లిఫ్టింగ్ అకాడమీని ప్రారంభిస్తున్న పవర్ లిఫ్టింగ్ క్రీడాకారిణి సాదియా అల్మాస్, ఎమ్మెల్సీ హనుమంతరావు, ఎమ్మెల్యే ఆర్కే

కనుల పండువగా రథోత్సవం

పాల్గొన్న ఎమ్మెల్సీ హనుమంతరావు, ఎమ్మెల్యే పీఆర్కే

తాడేపల్లి రూరల్ : మంగళగిరి పట్టణ పరిధిలోని శివాలయంలో బ్రహ్మోత్సవాల సందర్భంగా ఆదివారం రథోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో అన్నదాన ట్రస్ట్ ఆధ్వర్యంలో భారీ అన్నదాన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎమ్మెల్సీ మురుగుడు హనుమంతరావు, ఎమ్మెల్యే ఆళ్ల రామకృష్ణారెడ్డి (ఆర్కే), మంగళగిరి నియోజకవర్గ ఇన్‌చార్జి మురుగుడు లావణ్య, మాజీ ఎమ్మెల్యే కాండ్రు కమల విచ్చేసి శివాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం శ్రీ గంగా భ్రమరాంబ సమేత మల్లేశ్వరస్వామి వార్ల అన్నదాన ట్రస్టు ఆధ్వర్యంలో నిర్వహించిన అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో ట్రస్టు సభ్యులు పాల్గొన్నారు.



పూజల్లో పాల్గొన్న ఎమ్మెల్సీ హనుమంతరావు, ఎమ్మెల్యే పీఆర్కే

సాక్షి దినపత్రికలో ప్రకటనల కోసం మీ ప్రాంతంలో మా ప్రతినిధులు అందుబాటులో ఉన్నారు.

వివాహ, జన్మదిన, పదవీ విరమణ శుభాకాంక్షలు

వ్యాపార, ఉద్యోగ, బహిరంగ ప్రకటనలు

శ్రద్ధాంజలి, నిర్యాణము, వర్ధంతి మొదలగు

అన్ని రకాల ప్రకటనలు ఇవ్వదలిచిన వారు సంప్రదించండి.

99122 25447 (మంగళగిరి)
7075167541 (తాడికొండ)

Office mail : sakshigntadvt@gmail.com